మాజీ ఎంపీటీసీకి గులాబీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

బీఆర్ఎస్‌లోకి శెట్టిపాలెం మాజీ ఎంపీటీసీ

మిర్యాలగూడ, నవంబర్ 20 : వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ మాజీ ఎంపీటీసీ చిరుమర్రి పద్మారమణయ్య సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కట్టా మల్లేశఖగౌడ్, జడ్పీటీసీ ఇరుగు మంగమ్మావెంకటయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. నల్లమోతు సిద్ధార్థ పద్మారమణయ్యకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వేములపల్లి సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, బీఆర్ఎస్ నాయకులు నక్క నాగరాజు, చిరుమర్రి నాగయ్య, చిరుమర్రి ప్రభాకర్, నక్క పురుశోత్తం, బంటు విజయ్, రాము, ధూపాటి సందీప్ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

అడవిదేవులపల్లి, నవంబర్ 20: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొత్త మర్రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటైన తర్వాతే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు మరింత మందికి అందించేందుకు రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నల్లమోతు భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యుడు షేక్ బాబుజాని, సర్పంచ్ కుర్ర సుజాత, ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు, మొల్కచర్ల ఎంపీటీసీ కుర్ర క్రాంతి, మాజీ ఎంటీసీ కుర్ర పూల్‌సింగ్, నాయకులు నేనావత్ శ్రీను, కరంటోతు రవి, రంగా, శ్రీను, లక్ష్మణ్, బాలు, బాలాజీ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం

దామరచర్ల, నవంబర్ 20: బీఆర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ సోమవారం మిర్యాలగూడలో నిర్వహించిన రోడ్‌షోకు ప్రజలు భారీగా తరలివచ్చారు. పట్టణశివారులోని వైదేహీ వెంచర్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద మంత్రి కేటీఆర్ హెలికాప్టర్ దిగగానే ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ డి నారాయణరెడ్డి, బొకేలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక వాహనంలో మంత్రి కేటీఆర్ హనుమాన్ పేట ఫ్లైఓవర్ నుంచి గాంధీబొమ్మ మీదుగా రాజీవ్ చౌక్ వరకు రోడ్‌షో నిర్వహించారు. గణేశ్ ఆలయం సమీపంలో క్రేన్ సహాయంతో భారీ పూలదండతో కేటీఆర్‌కు స్వాగతం పలికారు. మహిళల కోలాటాలతో, యువకుల డ్యాన్స్‌లు పటాకాలు పేలుస్తూ ఆనందంతో ర్యాలీ నిర్వహించారు. కేటీఆర్‌ను చూసేందుకు దారి వెంట భవనాలపైకి ఎక్కారు. రాజీవ్‌చౌక్ నుంచి గుంటూరు రోడ్డు హౌసింగ్ బోర్డు, సాగర్‌రోడ్డు హనుమాన్‌పేట, హైద్రాబాద్ రోడ్డు బంగారు గడ్డ వరకు జనాలతో కిక్కిరిసింది. రాజీవ్‌చౌక్ పరిసరంలో బిల్డింగ్‌లపై ఎక్కి కేటీఆర్‌ను చూసేందుకు, ఆయన ప్రసంగాన్ని విన్నారు.

మంత్రి కేటీఆర్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి

కేటీఆర్ రోడ్‌షోలో పూల వర్షం కురిపిస్తున్న స్థానికులు

ఇంటి వద్ద వృద్ధుల బ్యాలెట్ ఓటు ప్రారంభం

దామెరచర్ల : మండల కేంద్రంలో వృద్ధుల నుంచి ఓటు సేకరిస్తున్న అధికారులు

చౌటుప్పల్‌రూరల్ : నడువలేని వృద్ధులు, దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఓటును ఇంటి వద్దే వేసుకునే వెసులుబాటును కల్పించింది. అందులో భాగంగా ముందుగా దరఖాస్తు చేసుకున్న ఓటర్ల ఇంటికి వెళ్లిన అధికారులు వారితో ఓటు వేయించారు. ఓటరు ఇంట్లోనే ప్రత్యేకంగా కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేసి ఓటు వేయించారు. చౌటుప్పల్ మండలంలో మొత్తం 89 మంది వృద్ధులు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలోని ఆరెగూడెం గ్రామంలో వృద్ధుల వద్ద ఓటు నమోదు చేయించారు. ఓటరు ఇంటివద్ద పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

దామరచర్ల మండలంలో..

దామరచర్ల, నవంబర్ 20: ఇంటివద్దే బ్యాలెట్ ద్వారా ఓటింగ్ నమోదు కార్యక్రమాన్ని అధికారులు సోమవారం చేపట్టారు. 80 సంవత్సరాలు పైబడిన, నడువలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు మొత్తం 55 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. తొలిరోజు 25 మంది నుంచి ఓటు నమోదు చేయించినట్లు అధికారులు తెలిపారు.

ఫ్లోరైడ్‌ను తరిమికొట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దే

-జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి

మర్రిగూడ, నవంబర్ 20 : నల్లగొండ జిల్లాను పట్టి పీడించిన ఫ్లోరైడ్ మహమ్మారిని తరిమికొట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని ఖుదాభక్షపల్లిలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఏనాడూ ఫ్లోరైడ్ సమస్య గురించి పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక ఫ్లోరైడ్‌ను తరిమి కొట్టేందుకు ప్రవేశ పెట్టిన మిషన్ భగీరథ పథకాన్ని మునుగోడు నియోజకవర్గం నుంచే ప్రారంభించారని పేర్కొన్నారు. ఫ్లోరైడ్ సమస్య శాశ్వత పరిష్కారం కోసం శివన్నగూడెం, లక్ష్మణాపురం ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే మునుగోడులో గులాబీ జెండా ఎగురావాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంబోతు సుధాకర్‌నాయక్, ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మాగి రేశ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పందుల పాండుగౌడ్, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్‌షోకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

అడవిదేవులపల్లి, నవంబర్ 20: మిర్యాలగూడ పట్టణంలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లారు.

అడవిదేవులపల్లి నుంచి మిర్యాలగూడకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామ ప్రజలు